క్లుప్తంగా

రక్తదానంతో ప్రాణదానం



మోమెంటోలు అందజేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువతకు సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, టెక్కలి జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో శ్రీరాములు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

వైఎస్సార్ బీమాతో మేలు



బీమా చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు

ఇచ్ఛాపురం: వైఎస్సార్ బీమా పథకంతో పేదలకు మేలు జరుగుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధి 3వ వార్డుకి చెందిన రత్నాల బృందావన్ చౌదరి రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు అతని భార్య సావిత్రికి వైఎస్సార్ బీమా ద్వారా రూ.5 లక్షల చెక్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రమేష్, వార్డు కౌన్సిలర్ తవిటయ్య, కో–ఆప్షన్ సభ్యుడు సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభం



విద్యార్థులకు జీకే బుక్స్ అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: సమాజానికి సేవలు అందించేందుకు యువకులు ముందుకు రావాలని హెచ్ఎం విశ్వనాథం అన్నారు. మండలంలోని ధర్మపురం ఉన్నత పాఠశాల ఆవరణలో బ్యూటీ ఆఫ్ హ్యూమనిటీ స్వచ్ఛంద సేవా సంస్థను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చారిటబుల్ ట్రస్ట్, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ద్వారా విస్తృత స్థాయిలో అన్నివర్గాల ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు పైలా సోమేష్, ఆశి ప్రసాద్‌లు విద్యార్థులకు జీకే బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో పిట్ట బాలయ్య, యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



వృద్ధురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో సాడియాలంజి గ్రామానికి చెందిన జమున అనే పేద వృద్ధురాలికి సన్యాసిపుట్టుగకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ ఆర్థిక సాయం అందించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జమునకు రూ.5,500 నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సావాడ గణేష్, గుజ్జు మాధవరావు, కొయ్య కేశవరావు, పిట్ట మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం



చెత్తను తొలగిస్తున్న యువకులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మండపల్లి తోటూరుకు చెందిన యువకులు గురువారం శ్రమదానం చేశారు. రైల్వే నార్త్ క్యాబిన్ రైల్వే ఖానా కింద పేరుకుపోయిన చెత్త, మురికిని తొలగించారు. అనంతరం చుట్టుపక్కల బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాళ్ల గోపి, కాళీ, చరణ్, ముకుంద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈఈ రాజశేఖర్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న ఈఈ రాజశేఖర్

టెక్కలి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ కార్పొరేషన్ పరిధి టెక్కలి విద్యుత్ శాఖా డివిజన్ పరిధిలో ఈఈ వీఏ రాజశేఖర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు విశాఖపట్నంలో ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోష్‌రావ్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.



నందిగాం: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి తదితరులు



ఇచ్ఛాపురం జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న సీఐ ప్రసాద్, ఎస్ఐ గోవిందరావు



పలాస: బొడ్డపాడులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచి మదన్



వజ్రపుకొత్తూరు రూరల్: గరుడభద్ర సచివాలయ వద్ద జెండాకు వందనం చేస్తున్న దృశ్యం

మదినిండా మువ్వన్నెల జెండా

పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురువేసి దేశభక్తిని చాటుకున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులు, బాధ్యతలను విద్యార్థులకు తెలియజేశారు. దేశభక్తిని తెలియజేస్తూ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



మందస: కేజీబీవీలో విద్యార్థినుల ప్రదర్శన



టెక్కలి: విశ్రాంత ఉద్యోగుల భవనంలో విన్యాసాలు చేస్తున్న బాలికలు



టెక్కలి: ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ దువ్వాడ వాణి



కాశీబుగ్గ: సత్యసాయి విద్యా మందిరం వద్ద 74 ఆకారంలో విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న సీఐ ఈశ్వరచంద్ర ప్రసాద్



ఇచ్ఛాపురం రూరల్: సత్యసాయి పాఠశాలలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న విద్యార్థులు



టెక్కలి: మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి హరిత



మందస: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ దానయ్య, ఎంపీడీవో తిరుమలరావు



కాశీబుగ్గ: కోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి రవిశంకర్



కాశీబుగ్గ: పలాస జీఆర్పీ స్టేషన్ వద్ద వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



మందస: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పాపారావు



సోంపేట: ఎంపీడీవో కార్యాలయంలో...



కవిటి: ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



కవిటి: కొత్తపుట్టుగలో వేడుకల్లో పాల్గొన్న నర్తు రామారావు



పలాస: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ



కోటబొమ్మాళి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఫణీంద్రకుమార్



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురం పాఠశాలలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: జెండా ఎగురవేస్తున్న ఉప తహసీల్దార్ గిరిరాజు



టెక్కలి: కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి



ఇచ్ఛాపురం రూరల్: మండల ఇంజినీరింగ్ కార్యాలయం వద్ద వివిధ వేషధారణల్లో చిన్నారులు



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కేశవరావు

ప్రతీ గడపలో సంతోషాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- మాకన్నపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం



సోంపేట: ర్యాలీగా ప్రజల వద్దకు వెళ్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని మాకన్నపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాసు, పైల దేవదాస్‌రెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, మండల కో–ఆప్షన్ సభ్యుడు బినోద్ కుమార్ పండా, మోహన్‌రావు, బట్టి మాధవరావు, సనపల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తి చాటాలి

కవిటి: క్రీడాకారులు ఆటల్లో క్రీడాస్ఫూర్తి చాటాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బెజ్జిపుట్టుగలో చక్రధర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డే అండ్ నైట్ వాలీబాల్ పోటీల బహుమతి ప్రధానోత్సవం బుధవారం అర్ధరాత్రి నిర్వహించారు. టోర్నీలో బల్లిపుట్టుగ, ప్రగడపుట్టుగ బీవీఆర్ జట్టు, బెజ్జిపుట్టుగ, ప్రగడపుట్టుగ జట్లు వరుసగా తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌లను అందించారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, సర్పంచ్ నారాయణస్వామి, మాజీ జెడ్పీటీసీ పొందల కృష్ణారావు, గ్రామ పెద్దలు పొందల శ్రీరాంబాబు, ఎస్ఆర్‌ఐ పొందల విజయకృష్ణ, గొండ్యాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ వాణి తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: యువత సామాజిక సేవలో భాగస్వాములవ్వాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాణ సంజీవని అంబులెన్స్, స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి యువతలో ఉందన్నారు. సామాజిక రుగ్మతలపై చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సిక్కోలు ఉద్దానం సేవా సమితి చేస్తున్న సామాజిక కార్యక్రమాలు ఎంతో గొప్పవని కొనియాడారు. అనంతరం సిక్కోలు ఉద్దానం సేవా సమితికి తన వంతు సాయంగా రూ.25 వేల విరాళం ప్రకటించారు. సేవా సమితి వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు తలగాన తారకేశ్వరరావు, పిల్ల హరికృష్ణలు మాట్లాడుతూ టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, మెళియాపుట్టి ప్రాంతాల వారికి అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందజేసేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వాహనం అవసరమైనవారు 72071 19285, 95156 23806, 95422 14308 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, సేవా సమితి సభ్యులు సాయితేజ, గోపి, జీవన్‌రెడ్డి, కుమార్, వరుణ్, బాలు, చిన్నా, మిన్ను, మన్మథరావు, అనిల్, వేణు, ఢిల్లేశ్వరి, సునీత, నాయకులు చింతాడ గణపతి, ఎల్.రాంబాబు, పి.అప్పలనాయుడు, పి.హేమలత, కె.సూర్యం, టి.ఆదినారాయణ, తవిటయ్య, డి.రంగబాబు, హర్ష, డి.శ్రీను, పి.రమణబాబు, ఎస్.మోహన్, కె.రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు పరామర్శ



డాక్టర్ ప్రసన్నలక్ష్మి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మడే రమేష్ కుటుంబాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం పరామర్శించారు. గాయపడి వైద్యం తీసుకుంటున్న డా.మడియా లక్ష్మీ ప్రసన్న, వారి కుమార్తెకు ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందనలు

కాశీబుగ్గ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న శిష్టు ప్రియమణి, జామి జ్యోత్స్నలు ఈనెల 23, 24 తేదీల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచారు. దీంతో వారిని పలాసలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

సామూహిక అక్షరాభ్యాసాలు

శ్రీ పంచమి పర్వదినం సందర్భంగా పలుచోట్ల సామూహిక అక్షరాభ్యాసాలు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని జ్ఞాన సరస్వతీ ఆలయం వద్ద 40 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేపట్టారు. అలాగే టెక్కలి సత్యసాయి శాంతి సుధా మందిరం, మందస పట్టణంలోని శ్రీవాసుదేవపెరుమాళ్ సన్నిధి, పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్నటువంటి సరస్వతీ మందిరంలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తంగా..

దాతల ఔదార్యం

కంచిలి: మండలంలోని తలతంపర పంచాయతీ పరిధి లండపుట్టుగ గ్రామానికి చెందిన ఢిల్లీ దొళాయి, అనంత్ దొళాయి అనే యువకులు కొద్ది నెలల క్రితం అకాల మరణం చెందారు. వీరి ఇరువురి కుటుంబాలకు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. దీంతో వారిని ఆదుకోవాలని గ్రామస్తులు భావించారు. గ్రామ యువత సహకారంతో విరాళాలు సేకరించారు. మృతుల కుటుంబాలకు చెరో రూ.లక్ష చొప్పున చెక్కులను సర్పంచ్ డాక్టర్ జగబంధు దొళాయి చేతుల మీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ప్రభాకర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సోంపేట: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని గొల్లవూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంపీపీ నిమ్మన దాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పి.ఈశ్వరరావు, బి.మాధవరావు, కబడ్డీ అసోసియేషన్ సభ్యుడు రమేష్, నాయకులు పి.రేఖారావు, డి.మాధవరావు, బి.పరమేశ్వరరావు, వి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తత అవసరం

టెక్కలి రూరల్: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో గ్రామానికి దూరంగా ఇళ్లు నిర్మించుకుని ఉండే ప్రజలకు గురువారం రాత్రి ఎస్ఐ రామకృష్ణ దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలకు వెళ్తే విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమీపంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే సమాచారం ఇవ్వాలని కోరారు.

అధ్యక్షుడిగా పాపారావు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ రజక సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడిగా కస్పా పాపారావుని రజక సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని సంతపేట సమీపంలో నిర్మాణం చేసిన రజక సంఘ ఐక్యవేదిక భవనం ప్రారంభోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎంపిక ప్రక్రియను చేపట్టారు. అలాగే కార్యవర్గం కార్యదర్శిగా నాగానపు జగ్గారావు, ఉపాధ్యక్షుడిగా రామశెట్టి దానేష్, కోశాధికారిగా జగన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రజక సంఘం కుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.